కరీంనగర్‌లో సమావేశ వేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు

పండుగలకు ప్రాధాన్యతనిచ్చింది బీఆర్ఎస్సే

- బతుకమ్మ, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలకు కాంగ్రెస్ సర్కారు గుడ్‌బై చెప్పింది
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 23 (నమస్తే తెలంగాణ) : కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పండుగలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో పండుగల వాతావరణం కనిపించడం లేదని మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు, రంజాన్‌కు తోఫా, క్రిస్మస్ దుస్తులను ఇవ్వకుండా అన్యాయం చేసిందంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. పండ్ల నుంచి మొదలు రియల్ ఎస్టేట్ వ్యాపార వర్గాలన్ని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయంటే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమంటూ ధ్వజమెత్తారు. కేసీఆర్ మళ్లీ సీఎంగా కావాలన్న ఆకాంక్ష ప్రజల నుంచి వస్తుందని, ఆయనను సీఎం చూసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఆదివారం సాయంత్రం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విస్తృంగా పర్యటించారు. కరీంనగర్ నుంచి సిరిసిల్లకు వచ్చిన ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలను, నాయకులను కలిసి పార్టీ కార్యకలాపాలు, వివిధ సమస్యలపై చర్చించారు. కేటీఆర్ అభిమాని అన్న కారణంగా అతను పెట్టుకున్న టీస్టాల్‌ను ఇటీవల అధికారులు తొలగించారు. అభిమాని శ్రీనివాస్‌కు అండగా నిలిచిన రామన్న గాంధీసెంటర్‌లో తన సొంత నిధులతో అద్భుతమైన హోటల్‌ను పెట్టించి ఎమ్మెల్సీ ఎనగందల రమణతో కలిసి ప్రారంభించారు. బద్దం ఎల్లారెడ్డినగర్‌లోని షాదీఖానలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై, ముస్లింలకు విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో అన్నివర్గాలను సమన్వయంగా చూశామన్నారు. ముస్లింలకు పెద్దపీట వేసి, డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిన విషయాన్ని గుర్తుజేశారు. కేసీఆర్ ఎప్పుడు మతం పేరుతో రాజకీయం చేయలేదని, మనిషిని మనిషిలాగే చూస్తూ గౌరవించారన్నారు. పేద మైనార్టీలను గుర్తించి 40 వేల మంది విద్యార్థులకు మైనార్టీ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఉచిత విద్యనందించారని తెలిపారు. ప్రస్తుత దేశంలో ఉన్న ప్రభుత్వం అన్ని మతాల కట్టుబాట్లను గౌరవించడం లేదని పేర్కొన్నారు. మతాలు, కట్టుబాట్లను గౌరవించిన కేసీఆర్ గంగా జమున తహజీబ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపింది కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా, కదిలించినా మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చూడాలన్న ఆకాంక్షిస్తున్నారని, అది తప్పకుండా నెరవేరుతుందని చెప్పారు. సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎనగందుల రమణ, బీఆర్ఎస్ జిల్లా, పట్టణ శాఖ అధ్యక్షులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, టెక్స్‌టైల్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పార్టీ నాయకులు బొల్లి రామ్మోహన్, సత్తార్, ఎండీ సలీం, యూసూఫ్, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం మత పెద్దలకు స్వీట్ తినిపిస్తున్న కేటీఆర్

అనుపురంలో టీ తాగుతూ ముచ్చటిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టీ తాగుతూ.. ముచ్చటిస్తూ

వేములవాడ రూరల్, మార్చి 23 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ అను పురం వద్ద కార్యకర్తలతో ముచ్చటించారు. ఆదివారం కరీంనగర్‌లో కార్యకర్తల సమా వేశానికి హాజరై సిరిసిల్లకు వస్తూ అనుపురం టీ పాయింట్ వద్ద ఆగారు. కార్యకర్తలతో కలిసి టీ తాగుతూ ముచ్చటించారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భరోసా కల్పించారు. అనంతరం ఫొటోలు దిగారు. ఆయన వెంట వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహరావు, ఎమ్మెల్సీ రమణ, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాట్ల మధు, విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల టౌన్, మార్చి 23 : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉద్యమకారులకు అండగా ఉంటానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మొడి చేయి చూపిస్తున్నాడని ఆరోపించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం.. 250 గజాల స్థలం ఇవ్వాలని, రూ. 25 వేల పింఛన్ అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ఎల్లప్ప, విష్ణు, శంకర్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ పెంటారెడ్డి శోభారాణి,W/o. Late ఫాతిమారెడ్డి, R/o. ఆరెపల్లి గ్రామం, వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఇల్లు ఇ.నెం. 2-8, (PART) కు చెందిన ఖాళీ స్థలం విస్తీర్ణం: 242.00 చ.గజాలు , ఆరెపల్లి గ్రామం సంకెపల్లి రెవెన్యూ గ్రామం, వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 24-03-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ విక్కుర్తి వసంత,W/o. కృష్ణవాసు, R/o. వట్టిమల్ల గ్రామం, కొనరావుపేట మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు ఇ.నెం. 2-85/1 మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 257.40 చ.గజాలు వట్టిమల్ల గ్రామం కోనరావుపేట మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తన భాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 24-03-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ఎల్లారెడ్డిపేట : తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ : సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ సమావేశానికి తరలిన పార్టీ శ్రేణులు

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశానికి జిల్లా నుంచి జిల్లా నుంచి పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. జై కేసీఆర్, జైజై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు.

సిరిసిల్ల రూరల్ : నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ,మార్చి 23: బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహరావు ఆధ్వర్యంలో వేములవాడ పట్టణం నుంచి భారీగా వాహనాల్లో సమావేశానికి తరలివెళ్లారు. ఇక్కడ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, క్రాంతి కుమార్, నిమ్మ శెట్టి విజయ్, నరాల శేఖర్, గోలి మహేశ్, జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, ఈర్లపల్లి రాజు, సత్యనారాయణ రెడ్డి, అహ్మద్‌పాషా, లిక్కిడి మహేందర్, పోతు అనిల్ కుమార్, మల్లేశం, సుంకపాక రాజు, పెరమాండ్ల రవి చందర్, గోపు మధు, సందీప్‌కుమార్‌తో పాటు తదితరులు తరలివెళ్లారు.

వీర్నపల్లి, మార్చి23 : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, మాజీ జడ్పీకో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్ నాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, ఉప సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బోయిని రవి, గ్రామ అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.

ఇల్లంతకుంట, మార్చి 23 : బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సభకు మండల నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సభకు ముఖ్య అతిథిగా వచ్చిన కేటీఆర్‌ను గుండ్లపల్లి టోల్ ప్లాజా వద్ద మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. సభ విజయంతం చేసిన ప్రతి కార్యకర్తకు మండలాధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు.

రుద్రంగి, మార్చి 23: మండలం నుంచి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, చెప్యాల గణేశ్, దుబ్బ రవి, కాదాసు లక్ష్మణ్, ఉప్పులూటి గణేశ్, అల్లూరి గంగారెడ్డి, దయ్యాల నారాయణ, గెంట ప్రశాంత్, ఆకుల గంగాధర్, దయ్యాల పెద్దులు, సింగారపు గంగారెడ్డి, మణిదీప్‌తో పాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గంభీరావుపేట, మార్చి 23 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన రజతోత్సవ సన్నాహక సమావేశానికి అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

ఎల్లారెడ్డిపేట, మార్చ్ 23 : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వరుస కృష్ణహరి ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, నాయకులు అందె సుభాష్, ప్రభునాయక్, సీత్యానాయక్ తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్, మార్చి 23 : మండలం నుంచి గ్రామాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. స్వచ్ఛందంగా పార్టీ మండల ముఖ్య కార్యకర్తలు వివిధ వాహనాల్లో తరలివెళ్లారు.

సిరిసిల్ల రూరల్, మార్చి 23 : తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజభింకార్ రాజన్న ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండలం నుంచి సుమారు 200 మంది తరలి వెళ్తున్నామని తెలిపారు. వారిలో సింగిల్ విండో చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, పడిగెల రాజు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, వేణుగోపాల్ రావు, సత్తు రాంరెడ్డి, కర్నె బాలయ్య, తాటి పాముల శ్రీనివాస్ గౌడ్, అబ్బాడి అనిల్ రెడ్డి, మిట్టపల్లి జవహర్ రెడ్డి, మోతే మహేశ్ యాదవ్, రామాగౌడ్, బండి జగన్, మళ్లారపు నరేశ్, అబ్బడి తిరుపతి రెడ్డి, ఎల్లయ్య, దేవయ్య, జక్కుల రవీందర్ తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్ : సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయులు

మాట నిలబెట్టుకున్న కేటీఆర్

ఇచ్చిన మాట ప్రకారం అభిమానికి సొంత ఖర్చులతో టీస్టాల్‌ను ఏర్పాటు

ఎమ్మెల్సీ రమణతో కలిసి టీ తాగుతున్న కేటీఆర్

సిరిసిల్ల టౌన్, మార్చి 23 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అభిమానికి ఇచ్చిన మాట నిలుపుకున్నారు. కేటీఆర్ ఫొటో ఉన్నదన్న కారణంగా ట్రేడ్ లైసెన్సు లేదన్న సాకుతో గతంలో మున్సిపల్ అధికారులు టీ స్టాల్‌ను తొలగించిన ఘటనతో స్పందించిన కేటీఆర్ తానే సొంత ఖర్చులతో టీ స్టాల్‌ను ఏర్పాటు చేయిస్తానని ధైర్యం కల్పించిన విషయం తెలిసిందే. కాగా, ఇచ్చిన మాట ప్రకారం స్థానిక గాంధీ చౌరస్తాలో నూతన హంగులతో ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను ఆదివారం ఎమ్మెల్సీ రమణతో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నలా తనకు అండగా నిలిచిన కేటీఆర్‌కు జీవిత కాలం రుణపడి ఉంటానని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశాడు. హోటల్ ప్రారంభించిన అనంతరం టీ తాగుతూ ఎమ్మెల్సీ రమణ నిర్వాహకుడు శ్రీనివాస్‌తో సంభాషించారు. ''సార్ పేరు పెట్టుకున్నావ్.. హోటల్‌కి కేటీఆర్ బ్రాండ్‌ను నిలబెట్టాలి'' అంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ జిందం కళ, బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కాబోయే సీఎం మీరే సార్
కేటీఆర్‌తో చిన్నారి అబ్దుల్ ఖాదర్

''రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది. మీరే కాబోయే సీఎం'' అంటూ చిన్నారి అబ్దుల్ ఖాదర్ చెప్పిన మాటలు అందరినీ ఆకర్షించాయి. ఆదివారం సిరిసిల్ల పర్యటనలో భాగంగా క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పార్టీ శ్రేణులు, స్థానికులు కలిశారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఎల్లారెడ్డిపేట మండల మైనార్టీ సెల్ నాయకుడు ఎండీ సల్మాన్ కొడుకు అబ్దుల్ ఖాదర్ కేటీఆర్‌తో కలిసి ఫొటో దిగాడు. ఈ సందర్భంగా కేటీఆర్ ''భవిష్యత్‌లో ఏమి కావాలని అనుకుంటున్నావ్..'' అని అడుగగా ఇంజీనీర్ అవుతాను సార్.. అంటూనే రాబోయే ఎన్నికల్లో కాబోయే సీఎం మీరే అంటూ జోస్యం చెప్పాడు. దీంతో అక్కడున్న వారంతా చిన్నారి మాటలకు అబ్బురపోయారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

వేములవాడ రూరల్, మార్చి 23 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ శ్మశానవాటిక సమీపంలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పాపూర్‌కు చెందిన సన్నపు మోహన్ (32) కొంత కాలంగా తాగుడుకు బానిసై కుటుంబసభ్యులతో గొడవ పడేవాడని, రెండు రోజుల క్రితం మోహన్ వేధింపుతులు తట్టుకోలేక భార్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో మోహన్ తిప్పాపూర్ శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తాగుడుకు బానిసై కుటుంబతగదాలతో ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు వెల్లడించారు.

పోలీసులమని చెప్పి ఆటగాడి అపహరణలో పోలీస్ విచారణ

వేములవాడ, మార్చి 23 : రాజన్న ఆలయ గుడి చెరువు వద్ద తాడు ఆటతో జూదం ఆడుతున్న వ్యక్తిని పోలీసులమని చెప్పి ఈనెల 21న శుక్రవారం అపహరించిన సంఘటనపై పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణించింది. జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రాంతానికి చెందిన కిరణ్ అపహరించినట్లుగా గుర్తించి, పట్టణ సీఐ వీరప్రసాద్ విచారణ చేపట్టారు. బాధితుడిచ్చిన ఫిర్యాదుతో పలువురుపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : ప్రభుత్వ విప్

చందుర్తి, మార్చి 23 : వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలో శుక్ర, శనివారం వడగళ్ల వానతో పంట నష్టపోగా దేవునితండా పరిధిలో ఆదివారం నష్టపోయిన వరి పంటలను పరిశీలించారు. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, చింతపంటి రామస్వామి, నేతి కుంట జలపతి, మ్యాకల పరశురాములు, భీరయ్య, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రైల్వే నిర్వాసితులకు ఆదుకోవాలి

వేములవాడ, మార్చి 23 : రైల్వే బాధితులకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని రైల్వే భూ నిర్వాసితుల పక్షాన కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. గతేడాదిగా రైల్వే భూ సేకరణ పేరుతో తమ భూములను అమ్మకుండా, కొనకుండా బ్లాక్ లిస్ట్ పెట్టారని ఆవేధన వ్యక్తం చేశారు. రైల్వే భూ సేకరణపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి, ప్రధాని నరేంద్ర మోదీకి కూడా తమ సమస్యను తెలిపి పరిష్కరించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే రైల్వే శాఖ మంత్రిని కూడా కలిసి వినతిపత్రంఅందజేస్తామన్నారు.

హామీలను నెరవేర్చాలి

వేములవాడ టౌన్, మార్చి 23 : ఉద్యమకారులకు, కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య బస్సు యాత్ర ఆదివారం వేములవాడకు చేరుకోగా, ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి ఆధ్వర్యంలో వారితో పాటు కళాకారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాకారులు మొదట రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోల్ల సురేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, టఫ్ టీవీ చానల్ చైర్మన్ వెంగళ భాస్కర్, జిల్లా కళాకారుల ఫోరం అధ్యకులు బొజ్జ కనకయ్య, న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల్‌గౌడ్, ఉత్తర తెలంగాణ ఉద్యమ, కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ బొడ్డు రాములు, కళాసంస్థల అధ్యక్షులు సావనపెల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య, కనపర్తి హన్మాండ్లు, శంకరయ్య, బొడ్డు నారాయణ, గుమ్మడి రాజేశం గౌడ్, మారుపాక శంకర్, మానువాడ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఒకరిపై గొడ్డలితో దాడి

చందుర్తి మార్చి 23 : మద్యం మత్తులో ఓ యువకుడు గొడ్డలితో దాడి చేయడంతో మరో యువకుడికి గాయాలైన సంఘటన మండలంలోని ససుగులలో ఆదివారం రాత్రి జరిగింది. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొంతమంది యువకులు కలిసి ఎల్లమ్మ గుడి సమీపంలో మద్యం తాగుతున్నారు. ఈ క్రమం లో వారి మధ్య గొడవ తలెత్తడంతో రాజుపై అదే గ్రామానికి చెందిన ప్రభాకర్ గొడ్డలితో దాడి చేశాడు. దీంతో రాజుకు గాయాలైనట్లు తెలిపారు. బాధితున్ని చికిత్స కోసం వేములవాడలోని ప్రైవేట్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్సై అంజయ్య వివరణ కోరగా, విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

బెట్టింగ్ యాప్‌పై అవగాహన..

ఎల్లారెడ్డి పేట, మార్చ్ 23 : అన్‌లైన్‌లో బెట్టింగ్‌కు పాల్పడుతూ డబ్బులు పోగొట్టుకుంటున్నారని ఆన్లైన్ బెట్టింగ్‌కు వెళ్లొద్దంటూ పోలీసులు వినూత్న ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలకేంద్రంలోని ఆదివారం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లో ఆటో డ్రైవర్లతో పాటు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫేస్బుక్, ఇంస్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమంలో వస్తున్నటువంటివి నమ్మొద్దని చాలామంది బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని ప్రాణాలను తీసుకుంటున్నారన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

క్రికెట్ కిట్టును అందజేస్తున్న సిబ్బంది

కోనరావుపేట, మార్చి 23 : గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని కొలనూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేశ్ యాదవ్ సూచించారు. ఆదివారం సుద్దాల గ్రామంలోని యువ క్రీడాకారులకు రూ. 8 వేలు విలువ గల క్రికెట్ కిట్టును అందజేశారు. మాజీ ఎంపీటీసీ కాశవేణి మమతామహేశ్, జేఏసీ అధ్యక్షుడు అంజయ్య, నేతలు సుమన్, రవి క్రీడాకారులు ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

గంభీరావుపేట, మార్చి 23 : మండలంలోని శ్రీగాధ, రాజుపేట గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వ నిర్మాణ పనులను ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు ప్రారం భించారు. ఆయా గ్రామాల్లో రూ.35 లక్షలతో మంజూరైన అభివృద్ధి పనులను స్థానిక నేతలు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇద్దరికి గాయాలు

కోనరావుపేట, మార్చి 23 : ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన కోనరావుపేట మండలంలోని శివంగాళపల్లిలో జరిగింది. వెంకట్రా వుపేటకు చెందిన సందు రంజిత్, కనుకవ్వ ఇద్దరు కలిసి బైక్‌పై ఎల్లారెడ్డిపేట మండలం లోని బండలింగంపల్లికి బంధువులు మరణిస్తే వెళ్లి, తిరుగు ప్రయాణంలో శివంగాళపల్లి గ్రామంలో సబ్‌స్టేషన్ వద్ద బైక్ అదుపు తప్పి కల్వర్టు ఢీకొట్టారు. దీంతో ఇద్దరి గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌లో సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు.

అ'పూర్వ' ఆత్మీయ సమ్మేళనాలు

1974-75బ్యాచ్ విద్యార్థులు

వేములవాడ పట్టణంలోని భీమేశ్వరగార్డెన్‌లో..

వేములవాడ టౌన్, మార్చి 23 : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974-75 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం (గోల్డెన్ జూబ్లీ) ఆదివారం పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో ఘనంగా నిర్వహించారు